## క్లుప్తంగా

### కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు


కాంగ్రెస్‌లో చేరుతున్న కౌన్సిలర్లు

మోత్కూరు : మున్సిపాలిటీలోని 6వ, 12వార్డులకు చెందిన బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు వనం స్వామి, కూరెళ్ల కుమార్ మంగళవారం హైదరాబాద్‌లో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కారుపోతుల శిరీష, ఎర్రవెల్లి మల్లమ్మ, మలిపెద్ది రజిత, పార్టీ జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రు, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, కొప్పుల కరుణాకర్‌రెడ్డి, యాదయ్య తదితరులున్నారు.

### వడపర్తి కత్వను నింపాలని ఎమ్మెల్యేకు వినతి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరి రూరల్ : మండలంలోని వడపర్తి గ్రామ శివారులో గల కత్వను కాళేశ్వరం నీళ్లతో నింపాలని కోరుతూ తాజ్‌పూర్, మన్నెవారిపంపు గ్రామస్తులు మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్, మన్నెవారిపంపు తాజా మాజీ సర్పంచ్ బోయిని పాండు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**చెరువులు, కుంటలు నింపాలి**

భువనగిరిటౌన్ : జిల్లాలోని చెరువులు కుంటలు నింపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, మున్సిపల్, మాజీ చైర్మన్ పెంట నరసింహ, కొండ స్వామి, జితేందర్ రెడ్డి, గోమార్ సుధాకర్ రెడ్డి, అంద శంకర్, తాడెం రాజశేఖర్, సిరిపంగ సుభాష్, తుమ్మేటి శ్రీశైలం, సత్యనారాయణ పాల్గొన్నారు.

### సూర్యనారాయణరెడ్డికి సన్మానం


సన్మానిస్తున్న నాయకులు

భువనగిరి : తెలంగాణ ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల అసోసియేషన్ చైర్మన్‌గా ఎన్నికైన పట్టణంలోని జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బొజ్జ సూర్యనారాయణరెడ్డిని మంగళవారం స్థానిక ప్రైవేటు కళాశాల యూనియన్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మదిర మల్లేశం, నాయకులు మణిపాల్‌రెడ్డి, సాయిరాం పాల్గొన్నారు.

### పరీక్షలంటే భయం వీడాలి

మోత్కూరు : విద్యార్థులు పరీక్షలంటే భయం వీడాలని మోత్కూరు ఎస్‌ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో గత నెలలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంగళవారం ఎస్‌ఐ శ్రీకాంత్ రాజ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు . కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్‌కుమార్, ఎస్‌ఎఫ్‌ఐ మండల అధ్యక్షుడు ఇంజ ప్రశాంత్ , డివైన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ బాలరాజు, మర్రి అనిల్, మరియన్న, భాస్కర్ పాల్గొన్నారు.

### విద్యా వలంటీర్లను రెన్యూవల్ చేయాలి

మోత్కూరు : 2019–20 విద్యా సంవత్సరంలో పని చేసిన విద్యా వలంటీర్లను 2024 జూన్ విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి రెన్యూవల్ చేయాలని కోరుతూ ద్యా వలంటీర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కన్నెబోయిన సత్తయ్య, ప్రధాన కార్యదర్శి ఎం.సైదులు, ఉపాధ్యక్షురాలు జి.కవిత, ఎం.యాకయ్యల మంగళవారం హైదరాబాద్‌లో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేషంకు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న స్థానాలలో విద్యావలంటీర్లను రెన్యువల్ చేస్తామని హామీ ఇచ్చినట్లుతెలిపారు.

### వ్యాసరచన పోటీలు

ఆలేరురూరల్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణ కేంద్రంలోని డిగ్రీ కళాశాల విద్యార్థులకు మంగళవారం జిల్లా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, డ్రాయింగ్, పాటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత బృందం మనీషా, కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మి నాయక్, సూపర్‌వైజర్ ఉమారాణి, రేవతి, పుష్పలత, విద్యార్థులు, పలువురు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి మున్సిపల్ బడ్జెట్‌కు ఆమోదం

- 2024–25 వార్షిక బడ్జెట్ రూ. 49.66 కోట్లు
- రూ.49.49 కోట్ల వ్యయ అంచనా
- మిగులు బడ్జెట్ రూ.16.77 లక్షలు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు


బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపల్ 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రతిపాదించిన రూ. 49.66 కోట్ల బడ్జెట్ ఆమోదం పొందింది. చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన కౌన్సిల్ స మావేశంలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆయా విభాగాల నుంచి రూ.49.66 కోట్ల ఆదా యం.. రూ.49.49 కోట్ల వ్యయ అంచనా లతో బడ్జెట్‌ను రూపొందించారు.

**గతేడాదికంటే తక్కువే..**

2023–24 ఆర్థిక సంవత్సరంలో రూ.50.72 కోట్లతో బడ్జెట్ అంచనా రూపొందించగా ఈ సారి రూ 49.66 కోట్లుగా అంచనా వేశారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈసారి రూ.77 లక్షలు తక్కువతో బడ్జెట్ రూపొందించారు. వివిధ ఆదాయ వ్యయాలతో పోలిస్తే ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రూ.16.77లక్షల మిగులు బడ్జెట్ ఉంటుందని బడ్జెట్ ప్రతిపాదనలో పేర్కొన్నారు. పన్నులు, అద్దెలు తదితర రూపకాల్లో రెవెన్యూ విభాగం నుంచి రూ.19,01,80,000, క్యాపిటల్ రిఫిఫండ్‌గా రూ.25,35,00,000, డిపాజిట్లు అడ్వాన్సుల రూపంలో రూ.2.52కోట్ల ఆదా యం లభిస్తుందని బడ్జెట్‌లో తెలిపారు. నూతన ఆర్థిక సంవత్సరం నాటికి ఓపెనింగ్ బ్యాలెన్స్ గా ఉండే రూ.2,77,72,000తో కలిపి మున్సిపల్ వార్షిక ఆదా యం రూ.49,66,52,000గా బడ్జెట్‌గా రూపొందించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి వ్యయ పద్దుగా జనరల్ ఫండ్ రూ.21,62,75,000, క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌గా రూ.25.35కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్స్‌గా రూ.2.52కోట్లు మొత్తంగా రూ.49,49,75,000 వ్యయం అవుతుందని అంచనా వేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి బడ్జెట్ ఆదాయ, వ్యయాలు పోగా రూ.16.77లక్షల మిగులు ఉంటుందని అధికారులు ప్రాతిపాదించారు.

**ఐదుగురు కౌన్సిలర్లు గైర్హాజరు**

ఈ నెల 28న నూతన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక అనంతరం నిర్వహించిన బడ్జెట్ సమవేశానికి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు 10వ వార్డు పోత్నక్ ప్రమోద్‌కుమార్, 26వ వార్డు ఈరపాక నర్సింహ, 35వ వార్డు తంగ్లపల్లి శ్రీవాణి, 30వ వార్డు ఖాజా అజిమొద్దీన్, హాజరు కాలేదు. ఇదివరకే 20వవార్డు కౌన్సిలర్ పచ్చల హేమలతజగన్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ రాజీనామా చేశారు. వీరితో పాటు కో అప్షన్ సభ్యురాలు నిఖత్ ఎక్బాల్‌చౌదరి కూడా హాజరు కాలేదు. 29 మంది కౌన్సిలర్లు, 3 కో అప్షన్ సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి


రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మాజీ సర్పంచ్‌లు

చౌటుప్పల్ : గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ తాజా మాజీ సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య, ప్రధాన కార్యదర్శి కొలను శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం తాజా మాజీ సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ప్రజావాణి నోడల్ అధికారి దివ్యకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం తమపై తీవ్రమైన ఒత్తిడి తీసుకువచ్చి పనులు చేయించిందని వాపోయారు. ఒత్తిడి భరించలేక తాము బయట డబ్బులు వడ్డీలకు తెచ్చి గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ఖర్చు చేశామన్నారు. తమ సమస్య పట్ల సానుకూలంగా స్పందించిన అధికారులు, పలువురు చైర్మన్లు సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారని వెల్లడించారు. కలిసిన వారిలో తాజా మాజీ సర్పంచ్‌ల సంఘం నాయకులు జవహర్‌లాల్, బజ్జుతండా తిరుపతి, నెమలి సుభాష్, రాజారాం, చంద్రమౌళి, తిరుపతి, అమరేందర్, సురేష్, రత్నాకర్, తదితరులు ఉన్నారు.

## రోడ్డు మరమ్మతులు చేపట్టాలని రాస్తారోకో


రాస్తారోకో చేస్తున్న సీపీఎం నాయకులు

రామన్నపేట : ధ్వంసమైన రామన్నపేట–అమ్మనబోలు రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం కోరారు. మంగళవారం మండలంలోని మునిపంపుల, దుబ్బాక గ్రామాల మధ్య ధ్వంసమైన రోడ్డును పరిశీలించారు. ఈ రోడ్డుపై ప్రయాణం ప్రాణసంకటంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట గుండాల భిక్షం, గట్టు నర్సింహ, బూడిద భిక్షం, గంటెపాక శివకుమార్, గట్టు సుందర్, వేముల మల్లేశం, యాదగిరి, గుండాల అనిల్, కంబాలపల్లి శ్రీశైలం, మహేష్ ఉన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్ : వేసవిలో మున్సిపాలిటీ పరిధిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాలనీల్లో ఎక్కడైనా నీటి ఎద్దడి ఉన్నట్లయితే స్థానికంగా ఉన్న ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకుని నీటి సరఫరా చేస్తామని తెలిపారు. ఇప్పటికే నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను గుర్తించామన్నారు. ప్రజలు తమకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరనాయక్, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు లింగస్వామి, రాజ్యలక్ష్మి, బండమీది మల్లేష్, విజయలక్ష్మి, ఆలె నాగరాజు, మంజుల, కొయ్యడ సైదులు, హిమబిందు, అరుణ, పోలోజు శ్రీధర్‌బాబు, శిరీష, సుల్తాన్ రాజు, విజయ, వరమ్మ, శైలజ, ఎండీ.బాబాషరీఫ్, మున్సిపల్ ఇంజనీర్ వెనల్‌కుమార్, మేనేజర్ వెంకటేశ్వర్లు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి ఖిలాపై బీజేపీ జెండా ఎగుర వేయాలి


మాట్లాడుతున్న ఎన్నం శివకుమార్

చౌటుప్పల్ : పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి ఖిలాపై బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెంలో మంగళవారం నిర్వహించిన మండల, మున్సిపల్ కమిటీల ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నూతన కమిటీల ఎన్నికకు సంబంధించి అభ్యర్థుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం విజయానికి అన్ని రకాల అవకాశాలు ఉన్నాయన్నారు. ఏమాత్రం అలసత్వం వహించకుండా ఎన్నికల వరకు నిరంతరం కష్టపడి పనిచేయాలని కోరారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేసినా వృధా అవుతుందన్న విషయాన్ని ప్రజలు గ్రహించారన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనూరి వీరారెడ్డి, టెలికాం అడ్వయిజరీ బోర్డు సభ్యుడు రమనగోని శంకర్, మండల, మున్సిపల్ అధ్యక్షులు రిక్కల సుధాకర్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం , నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, ఏసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, మన్నె ప్రతాపరెడ్డి, బాతరాజు సత్యం, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, వనం ధనుంజయ్య, ఆలె చిరంజీవి, ఉబ్బు భిక్షపతి, రాధారపు సత్తయ్య, కై రంకొండ అశోక్, కట్ట కృష్ణ, పాండు పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలో మంగళవారం బీజేపీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చందా మహేందర్, నాగెల్లీ సుధాకర్ , బందారపు లింగస్వామి, కొప్పుల యాదిరెడ్డి,రాచకొండ కృష్ణ, దంతూరి సత్తయ్య, ఏలే చంద్రశేఖర్, సీలోజు శ్రీరాములు, కసతాల అశోక్ రెడ్డి, బందారపు రాములు, బొల్ల సుదర్శన్, బచ్చు శ్రీనివాస్, మైసొళ్ల మత్స్యగిరి, మారోజు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక

వలిగొండ : మండలంలోని వేములకొండ గ్రామంలో మంగళవారం భవన నిర్మాణ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కొలగాని యాదయ్య, నూతన అధ్యక్షుడిగా కాదిగళ్ల రామనర్సింహ, ఉపాధ్యక్షుడిగా తాలూక ధర్మయ్య, ప్రధాన కార్యదర్శిగా బాలయ్య, గౌరవ సలహాదారులుగా వెంకటేశం ఎన్నికయ్యారు.

## సైకిళ్లు అందజేత


విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన పలువురు విద్యార్థినులకు మంగళవారం రోటరీ క్లబ్ ఆఫ్ హైదారాబాద్ నార్ అండ్ వెల్లాన్ సహకారంతో సైకిళ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా కేపాల్ బోన్స్ ఆస్పత్రి అధినేత ఎంపల్ల బుచ్చిరెడ్డి సహకారంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వీల్ చైర్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మేడబోయిన కాటంరాజు, రోటరీ క్లబ్ మండల అధ్యక్షుడు దీకొండ వెంకటేష్, రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ మాజీ అధ్యక్షుడు సద్ది వెంకట్‌రెడ్డి, రోటరీ క్లబ్ ఫౌండేషన్ జోన్ 2 చైర్మన్ గడ్డం జ్ఞాన ప్రకాశ్ రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ చెన్న లక్ష్మణ్, సుధీర్, బెలిదే అశోక్, జోగయ్య, వెంకటయ్య, సీస కృష్ణ పాల్గొన్నారు.

## కార్మికుల వేతనాలు చెల్లించాలని ధర్నా


సంస్థాన్ నారాయణపురం : ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

సంస్థాన్ నారాయణపురం : పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల ఎంపీడీఓ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కె.ప్రమోద్‌కుమార్ వినతిపత్రం అందజేశారు. వారిలో సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి, కృష్ణయ్య, వెంకటేశం, కార్మికులు చంద్రయ్య, అండాలు, లక్ష్మమ్మ, యాదమ్మ, కోమా, భంగా, మోత్యా తదితరులున్నారు.

మోత్కూరు : పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరుతూ మండలంలోని గ్రామపంచాయతీ సిబ్బంది మంగళవారం ఎంపీడీఓ పి.మనోహర్‌రెడ్డి, మండల పంచాయతీ అధికారి మహ్మద్ రవూఫ్‌అలీకి వినతిపత్రం అందజేశారు. ఆరు నెలలుగా వేతనాలు అందడం లేదని వారు వినతితో పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది వేముల సుదర్శన్, కొంపెల్లి అంజయ్య, రాచకొండ స్వామి, సూరారం భాస్కర్, జిట్ట శివరాజ్, బుగ్గమ్మ, కొంపెల్లి రవి తదితరులున్నారు.

## అన్యమత ప్రచారం, గోవధను అడ్డుకోవాలి


వినతిపత్రం అందజేస్తున్న వీహెచ్‌పీ నాయకులు

చౌటుప్పల్ : రాచకొండ ప్రాంతంలోని ప్రాచీన శివాలయం పరిసరాల్లో అన్యమత ప్రచారం, గోవధను అడ్డుకోవాలని వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు కొంతం అనంతరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచకొండ ప్రాంతంలో సకల దేవతలకు నిలయమైన గోమాతను వధించి మాంసాన్ని విక్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా సహాయ కార్యదర్శి గరిశె శేఖర్, ఐతరాజు స్వామి, వెంకటేశం, నవీన్‌చారి, పెట్టుగల్ల నాగరాజు, ఏలె సుభాష్‌చంద్రబోస్, గంగిరెడ్డి శ్రీధర్, మునగాల సమరసింహ రెడ్డి పాల్గొన్నారు.

**తహసీల్దార్‌కు వినతి**

సంస్థాన్ నారాయణపురం : రాచకొండలో మహాశివరాత్రి ఉత్సవాలను ఆటంకపరుస్తున్న అన్యమత ప్రచారాన్ని అడ్డుకోవాలని వీహెచ్‌పీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. గోవులను వధించి, గోమాంసం విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ నాయకులు గరిశే శేఖర్, ఐతరాజు స్వామి, ఉష్కాగుల గిరిబాబు, నర్సింగ్, రమేష్, సూరపల్లి శివాజీ, సాయి, బాలకృష్ణ పాల్గొన్నారు.

## సభలను జయప్రదం చేయాలి

భువనగిరి: నమో యువ సంకల్ప యాత్ర సభలను జయప్రదం చేయాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్ అన్నారు. మంగళవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధి గురించి యువతకు తెలియజేసేందుకు నమో యువ సంకల్ప యాత్ర సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 10న ప్రతి మండలంలో నమో యువ సంకల్ప యాత్ర సభలను నిర్వహించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ఖిలా పై బీజేపీ జెండాను ఎగరవేయాలన్నారు. సమావేశంలో బీజేవైఎం నాయకులు తరుణ్‌రెడ్డి, భాస్కర్, కుమార స్వామి, రాజశేఖర్‌రెడ్డి, సదానందం గౌడ్, విశ్వనాథం, చైతన్య, వినయ్, క్రాంతి పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించాలని వినతి


వినతి పత్రం అందజేస్తున్న కౌన్సిలర్లు

భువనగిరిటౌన్ : మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో నిలిచిపోయిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని కోరుతూ బీఆర్‌ఎస్ పార్టీ కౌన్సిలర్లు మంగళవారం మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డికి వినతి పత్రం అందజేశారు. పైళ్ల శేఖర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వివిధ వార్డుల్లో అభివృద్ధి పనులు కేటాయింపు చేశారని ప్రస్తుతం ఆ పనులు పూర్తిగా నిలిపివేశారన్నారు. గత ప్రభుత్వంలో మంజూరు చేయించిన వివిధ వార్డుల్లోని సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీలు, పార్కులను నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం పనులను నిలిపివేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఏవీ కిరణ్‌కుమార్, గోమారి సుధాకర్, స్వాతి పాల్గొన్నారు.

## 9,10 తేదీల్లో క్రీడా పోటీలు

మోత్కూరు : మండల కేంద్రంలో ఈనెల 9, 10తేదీల్లో నియో స్పోర్ట్స్ క్లబ్ మోత్కూరు ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి షటిల్, బ్యాడ్మింటన్ క్రీడలకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం ఎస్‌ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియో స్పోర్ట్స్ క్లబ్ యజమానులు పోచం నారాయణ, బాదె లక్ష్మణ్‌వర్మ, వాసం వాసు, బద్దం నాగార్జున్‌రెడ్డి, కూరెళ్ల ఇంద్రశేఖర్, కోల శివకుమార్, చెడిపల్లి ఆదిత్య, కూరెళ్ల రమేష్, రవికుమార్, మొరిగాల శ్రీను, బాలకిషన్ పాల్గొన్నారు.

## ఘనంగా కల్యాణ మహోత్సవం


పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

బీబీనగర్: మండలంలోని పడమటిసోమారం గ్రామంలోని శ్రీ బస్వలింగబస్వేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు మంగళవారం కొనసాగాయి. కాగా సోమవారం రాత్రి స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ నరేందర్‌రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ బస్వయ్య, కాంగ్రెస్ నాయకులు శ్యామ్‌గౌడ్, సత్తిరెడ్డి, నరేందర్ రెడ్డి, అచ్చయ్య, బాలకృష్ణ, రామకృష్ణ, బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం అందించడంలో విఫలం

అడ్డగూడూరు : అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రభుత్వం పౌష్టికాహారం అందించడంలో విఫలమైందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్ అన్నారు. మంగళవారం మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. మండలంలో చిన్నారులకు, గర్భిణులకు పప్పు, పాలు, గుడ్లు సక్రమంగా అందడంలేదన్నారు.

## కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

భువనగిరి రూరల్ : మండలంలోని హన్మాపురం గ్రామంలో భ్రమరాంబ కేతమ్మ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. రేణుకాఎల్లమ్మ జమదగ్నిల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. సందర్భంగా మాజీ ఎంపీపీ తోటకూరి వెంకటేష్ యాదవ్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దయ్యాల నర్సింహ, ఎర్రబోయిన రమేష్ యాదవ్, గుర్రం శ్రీశైలం, నాయి నగేష్, ఎర్రబోయిన శివ, నాయిని చంద్రయ్య, మేకల బాలు, గుడి చైర్మన్ తుమ్మేటి వెంకటేష్ యాదవ్, ఎర్రబోయిన వెంకటేష్, బండి పరమేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రమణేశ్వరంలో శివలింగ ప్రతిష్ఠాపన

భువనగిరి రూరల్ : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలోని శివశక్తి శిరిడి సాయి అనుగ్రహ మహాపీఠం రమణేశ్వరంలో మంగళవారం 10 అడుగుల శివలింగాన్ని సిద్ధగురు రమణానంద మహర్షి ప్రతిష్ఠించారు. అదేవిధంగా నాలుగున్నర అడుగుల నవదేవత విగ్రహాలైన వరసిద్ధి గణపతి, వేంకటేశ్వరస్వామి, వరమహాలక్ష్మి, సర్వభోగ ప్రాప్తి శివలింగేశ్వర విజయ దుర్గాదేవి, వాసవి కన్యకా పరమేశ్వరి, నర్సింహస్వామి, ఆంజనేయస్వామి, శిరిడి సాయి విగ్రహాలను ప్రతిష్ఠించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## రైతులను వేధించొద్దు

సంస్థాన్ నారాయణపురం : అటవీ అధికారులు రైతులను వేధించొద్దని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్యయాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని రాచకొండ ప్రాంతంలో ఎండీన వరిపొలాలను టీడీపీ ఆధ్వర్యంలో పరిశీలించారు. రైతులకు భూ హక్కులు కల్పించాలని కోరారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు ఏర్పుల సుదర్శన్, శ్రీకాంత్, విజయ్‌కుమార్, వేణుగోపాల్‌రెడ్డి, భారతమ్మ, భిక్షం, మాధవ్, సత్తయ్య, నర్సింహ, రఘు, లాలు, రాములు, యాదయ్య తదితరులున్నారు.

## పోచం పుల్లయ్యకు నివాళి


పుల్లయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు పుల్లయ్య మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన మృత దేహాన్ని పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేషం, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ, పట్టణ కార్యదర్శి కూరపాటి రాములు, కందుకూరి నర్సింహ్మా, గుండు లక్ష్మి, మెతుకు అంజయ్య, రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలుగుల రాజయ్య, మన్నె యాదగిరి, ఉమాదర్శన్‌రెడ్డి, గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి, పైళ్ల సోమిరెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, వంగాల సత్యనారాయణ, రామచంద్రు, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, కె.వెంకటేశ్వర్లు, అన్నెపు వెంకట్, వనం శాంతికుమార్, రాజు పాల్గొన్నారు.

## ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ


కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : మండలంలోని నిధానపల్లి మల్లన్న గుట్టపై కొలువై ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి దేవాలయంలో ఈనెల 6నుంచి జరిగే నంది విగ్రహ ప్రతిష్ఠ, బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వానపత్రికను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఆలయ అర్చకులు బేతోజు సత్యనారాయణశాస్త్రి, శశిధర్‌శాస్త్రి వేదమంత్రాలతో ఎమ్మెల్యేను సత్కరించి ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో నార్మాక్స్ డైరెక్టర్ మందడి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ గుత్తా నర్సింహారెడ్డి, నాయకులు పున్న జగన్మోహన్, పూస బాలకిషన్, గంగుల కృష్ణారెడ్డి, సంతోష్‌కుమార్, శ్రీనుగౌడ్, ప్రసాద్‌గౌడ్, రాజశేఖర్, యాదగిరి, శ్రీనివాస్, నరేందర్, రమేష్, కాటం రాజు, రాఘువేంద్ర, మహేష్, మహేష్, వినయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

**ఆర్థికసాయం అందజేత**

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన ఎర్రవెల్లి పరశురామ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతడి స్నేహితులు రూ.30 వేలు సేకరించి మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు కూరెళ్ల రమేష్, కూరెళ్ల విష్ణు, చుక్క అశోక్, కూరెళ్ల పరమేశ్వరి, కూరెళ్ల నరేష్, బొడ్డు యాదగిరి, రవి, నరేష్, సోమన్న, తిరుమలేష్, సుజాత, సుస్మిత, ఎలేంద్ర, సునీత పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల పరిధలోని లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన గుజ్జరి మధు (40) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం మృతుడి కుటుంబాన్ని పలువురు పరామర్శించి రూ. 10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత విజయ, బండి ప్రమీల , అండాలు, రేణుక, అంజమ్మ, నైమిశా, మంగమ్మ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రానికి చెందిన గట్టు చందు ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి మంగళవారం ఏనుగు మమత–కరుణాకర్ రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖరెడ్డి, పానగాని జహంగీర్ గౌడ్, నాగం సత్తిరెడ్డి పాల్గొన్నారు.

**కాలుష్యాన్ని అరికట్టాలి**

భువనగిరిటౌన్ : చౌటుప్పల్ మండల పరిధిలోని దివీస్ పరిశ్రమ నుంచి వెలువడుతున్న కాలుష్యాన్ని అరికట్టాలని కోరుతూ ఆరెగూడెం గ్రామస్తులు మంగళవారం కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. దివీస్ పరిశ్రమ కారణంగా భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయన్నారు. గ్రామస్తులు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. కాలుష్యం కారణంగా ప్రజలు గ్రామాన్ని వదిలి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.

**కల్యాణోత్సవానికి ఆహ్వానం**

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని హుస్నాబాద్‌లో గల మల్లికార్జున స్వామి కల్యాణోత్సవానికి రావాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ 32వ వార్డ్ కౌన్సిలర్ గోమారి సుధాకర్ రెడ్డి, యాదవ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ, హరినాథ్, పండు, శ్రీశైలం, నరేష్ పాల్గొన్నారు.

**అక్రమ నిర్మాణాలపై చర్య తీసుకోవాలి**

బీబీనగర్ : మండల కేంద్రంలోని లెప్రసీకాలనీలో చేపట్టిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా నాయకుడు పిట్టల అశోక్ కోరారు. ఈమేరకు మంగళవారం తహసీల్దార్ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. గతంలో 465 సర్వే నంబర్‌లో 2ఎకరాల స్థలాన్ని కుష్టు వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం కేటాయించిందని, కాని అసలైన లబ్దిదా రులు కాకుండా ఇతర వ్యక్తులు అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టారని వినతిలో పేర్కొన్నారు.

**ఎల్‌ఆర్‌ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలి**

చౌటుప్పల్ : ఎల్‌ఆర్‌ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలని బీఆర్‌ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు ఉప్పు కృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వస్తే ఎల్‌ఆర్‌ఎస్‌ను ఉచితంగానే అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు మాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 26లక్షల మంది పేద, మధ్యతరగతి ప్రజలు అవస్థలు పడే అవకాశాలు ఉన్నాయన్నారు.

ఆత్మకూరు(ఎం): మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా మాజీ ఎంపీపీ జన్నాయికోడె అమృతమ్మ–శంకరయ్య జ్ఞాపకార్థం నేతాజీ, శివాజీ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 8న నిర్వహించనున్న మండల స్థాయి పాఠశాలల సాంస్కృతిక ఉత్సవాలను విజయవంతం చేయాలని మంగళవారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, జన్నాయికోడె నగేష్, జన్నాయికోడె యుగంధర్, యువజన సంఘాల అధ్యక్షులు శ్యాంతన్ రాజు, కోరె మల్లేశం, ఎలిమినేటి మురళి కృష్ణ, మజ్జిగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.